# GOVERNMENT DEGREE COLLEGE, RAYACHOTY

## ACADEMIC YEAR 2023-2024

## Department Achievements

DATE : 10-10-2023

**Outcome of the Achievement :-**

The Department of History Student Mr. A. S. Hussain who is Studying III BA HEP has Achieved 2nd Prize in National Education Policy 2020. He is participated in District Level Program which was Conducted at Government Degree College for Women, Madanapalle, Annamayya Dist.

# సామాజిక అంశాలపై యువతకు అవగాహన

## జిల్లా వనరుల కేంద్రంలో విద్యార్థులకు పోటీలు

**మదనపల్లె విద్య, న్యూస్‌టుడే :** యువత సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణవేణి అన్నారు. గురువారం కళాశాలలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పలు డిగ్రీ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... నూతన జాతీయ విద్యావిధానం 2020- ఉన్నత విద్య అనే అంశంపై విద్యార్థులు ఉపన్యాసం ఇచ్చారన్నారు. పీలేరు సంజయ్‌గాంధీ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎస్‌పీవీ రిషిత, రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఏఎస్ హుస్సేన్, మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎ.శశికళ విజేతలుగా నిలిచారన్నారు. వీరికి బహుమతులతో పాటు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు టీటీపీ మోహన్‌బాబు, విష్ణుప్రియ, భవానీదేవి, హాజీరాఖానమ్, మోహన్‌వల్లి, సమన్వయకర్తలు విశ్వనాథ్, విజయలక్ష్మి, సీఎస్ శైలజ, కవితతో పాటు పలు కళాశాలల నుంచి వచ్చిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులతో అధ్యాపకులు


GOVT. DEGREE COLLEGE, RAYACHOTY.
Dr. P.HARSHA LATHA
M.Sc.,M.Phil.,Ph.D
PRINCIPAL